ADMISSIONS ARE IN PROGRESS 2024-25

Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.

Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations

INDIRA VIDYALAYA

Nursery to VII class, English Medium

Near Bodrai, Mahabubabad.

Cell: 9701912300, 9705412300



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 155 శనివారం 7-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే

# పహల్గామ్ దాడి లక్ష్యం



**జమ్మూకాశ్మీర్:** ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.

**పాకిస్థాన్ నిరంతరం..**

ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, దేశ ప్రజల ఐక్యత ఈ దాడులను తిప్పికొట్టాయని వెల్లడించారు. పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదన్నారు. ఈ దాడి భారతదేశంలో అల్లర్లు రెచ్చగొట్టి, శాంతిని అస్థిరపరచాలనే లక్ష్యంతో జరిగిన వ్యూహాత్మక చర్య అని మోదీ వ్యాఖ్యానించారు.

**వందే భారత్ కూడా..**

చీనాబ్ వంతెనను పరిశీలించిన ప్రధాని మోదీ దాన్ని నిర్మించిన కార్మికులతో మాట్లాడారు. ఆ తర్వాత, అదే ట్రాక్‌పై నిర్మించిన అంజి వంతెననూ ఆయన ప్రారంభించారు. దేశంలో కేబుల్ స్టేడ్ టెక్నాలజీపై నిర్మించిన మొట్టమొదటి రైల్వే వంతెన ఇది. ఈ చారిత్రాత్మక వంతెన కాశ్మీర్ లోయను మొత్తం భారతదేశంతో అనుసంధానించడమే కాకుండా, ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. దీంతోపాటు కాట్రా, శ్రీనగర్‌లను కలిపే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు ద్వారా జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణం 3 గంటలు తగ్గనుంది.

**రైతులకు కూడా..**

చీనాబ్, అంజీ వంతెనలను భారతదేశ ఇంజనీరింగ్ శక్తి, ఆకాంక్షల సంకేతంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెనలు ఈఫిల్ టవర్ కంటే ఎత్తైనవని, పీర్ పంజాల్ కొండల సవాళ్లను అధిగమించి నిర్మించారని పేర్కొన్నారు. ఈ వంతెనలు కేవలం ఇంజనీరింగ్ అద్భుతాలు మాత్రమే కాదని, కాశ్మీర్ ఆర్థిక వృద్ధికి కొత్త శకాన్ని తీసుకొస్తాయని మోదీ వెల్లడించారు. ఈ వంతెనల ద్వారా కాశ్మీర్ ఆపిల్స్ జాతీయ మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, సమయానికి చేరుకుంటాయన్నారు. దీనివల్ల స్థానిక రైతులకూ లాభం చేకూరుతుందని ప్రధాని మోదీ చెప్పారు.

## క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు

# అన్ని చర్యలు

- క్రిటికల్ మినరల్స్ కోసం పలు దేశాలతో ఒప్పందాలు
- కోల్ ఇండియా లాంటి కేంద్ర సంస్థలు
- విదేశాల్లో గనుల నుంచి క్రిటికల్ మినరల్స్‌ను వెలికితీయాలి

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**




**న్యూఢిల్లీ, జూన్ 6 :** కర్బన ఉద్గారాలను తక్కువగా విడుదల చేసే ఇంధనాల ను(క్లీన్ ఎనర్జీ) ప్రోత్సహిం చడంలో భాగంగా లిథియం, కోబాల్ట్‌లతో పాటు అత్యంత అరుదైన ఖనిజ వనరుల ను(క్రిటికల్ మినరల్స్) వెలికితీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అర్జెంటీనాలోని క్యాటామార్కా ప్రావిన్స్‌లో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాబిల్ ఇప్పటికే 15 వేల హెక్టార్ల ప్రాంతంలో లిథియాన్ని వెలికితీస్తోందని తెలిపారు. అరుదైన ఖనిజ వనరుల శుద్ధిపై శుక్రవారం ఢిల్లీలో జరిగిన సెమినార్‌లో కిషన్ రెడ్డి మాట్లాడారు. కోల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, సింగరేణి సంస్థలు దేశంలో, విదేశాల్లో గనులను సొంతం చేసుకుని, ఖనిజాల వెలికితీత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశాల్లో ఉన్న ఖనిజ వనరులను వెలికితీసి, దిగుమతి చేసుకోవడానికి ఆస్ట్రేలియా, అర్జెంటీనా, చిలీ వంటి దేశాలతో భారత్ ఇప్పటికే ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం భారత్ ఈ క్రిటికల్ మినరల్స్‌ను 100వ్ర విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. 2040 నాటికి వీటి డిమాండ్ 4 నుంచి 6 రెట్లు పెరగనుందని కిషన్‌రెడ్డి చెప్పారు.

## డాదిలో 'టాస్క్' ద్వారా

# 4,100 ఉద్యోగాలు

**గరిష్ఠ వార్షిక ప్యాకేజీ రూ.11 లక్షలు, కనిష్టం రూ.2.4 లక్షలు**

**1,37,677 మంది విద్యార్థులు, 2,791 మంది ఫ్యాకల్టీకి శిక్షణ**

**వికలాంగులు ఎదిగేందుకు టాటా ట్రస్ట్‌తో ఒప్పందం: శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, జూన్ 6:** రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 4,100 మంది ఉద్యోగాలు సాధించడంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) కీలక పాత్ర పోషించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 6 వేలకు తగ్గొద్దని లక్ష్యాన్ని నిర్దేశించారు. శుక్రవారం సచివాలయంలో 'టాస్క్' చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు నైపుణ్యాలను అందించడంలో టాస్క్ గణనీయమైన పురోగతి సాధించిందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక శిక్షణను అందిస్తోందని తెలిపారు. ఈ ఏడాది టాస్క్ సంస్థ రికార్డు స్థాయిలో 1,37,677 మంది విద్యార్థులు, 2,791 మంది ఫ్యాకల్టీ సభ్యులకు వివిధ సాంకేతిక, నైపుణ్య అంశాల్లో శిక్షణ అందించింద ని శ్రీధర్ బాబు వెల్లడించారు. వెరిస్క్ అనలైటిక్స్ అనే అమెరికన్ కంపెనీ ఏడాదికి రూ.11 లక్షల ప్యాకేజీతో సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకోగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్(యూబీఎస్) రూ.6 లక్షల వార్షిక ప్యాకేజీతో 63 మందిని నియమించుకుందని తెలిపారు. హ్యుండాయ్ మోబిస్ సంస్థ టాస్క్ ద్వారా 42మందికి శిక్షణ అందిం చి ఉద్యోగాల్లో నియమించుకుందని వివరించారు. ఉద్యోగాలు సాధించిన మొత్తం 4100 మందిలో, కనీస వార్షిక ప్యాకేజీ రూ.2.4 లక్షలుగా ఉందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# బనకచర్లపై ఉత్తమ్ మాటలు విడ్డూరం

- స్టడీ చేయలేదనడం బాధ్యతారాహిత్యమే - చంద్రబాబు కనుసన్నల్లో కేంద్రమంత్రులు
- బనకచర్లపై సుప్రీం కోర్టుకెళ్తాం: హరీశ్




**దుబ్బాక/హైదరాబాద్, జూన్ 6:** ఏపీ అక్రమంగా నిర్మించాలనుకుంటున్న బనకచర్ల ప్రాజెక్టుపై తాను స్టడీ చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, అది బాధ్యతారాహిత్యమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ గోదావరిలో వాటాను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర క్యాబినెట్ భేటీలో బనకచర్లపై మాట్లాడేందుకు మంత్రులకు సమయం లేదా..? ఐదుగంటల పాటు జరిగిన సమావేశంలో కమీషన్లు, పర్సంటేజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇద్దరూ ఏపీ సీఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారన్నారు. రేవంత్‌రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటే, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా సతీసమేతంగా విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తినొచ్చారని వ్యాఖ్యానించారు. పదేళ్ల రాష్ట్ర చరిత్రలో కృష్ణా జలాల్లో తక్కువ నీటిని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వాడామని, కిందికి నీళ్లు వదిలి, ఆంధ్రాకు లాభం చేకూర్చి ఖమ్మం, నల్లగొండ జిల్లా రైతుల పంటలు ఎండబెట్టారని మండిపడ్డారు. చీటికిమాటికి ఒంటికాళ్లమీద లేచే బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు గోదావరి–బనకచర్ల మీద ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల శాశ్వతంగా తెలంగాణ తన నీటి వాటాను కోల్పోయో ప్రమాదం ఉందని, హైదరాబాద్‌కు తాగునీటి సమస్య ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు చంద్రబాబు కనుసన్నల్లోనే మెదులుతున్నారని ఆరోపించారు. బనకర్లపై బీఆర్‌ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్తుందని ఆయన చెప్పారు.

**ఉద్యోగులకు కనీసం మూడు డీఏలైనా ఇవ్వాలి: బీఆర్‌ఎస్**

కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదిన్నరకాలం గడిచినా.. ఎన్నికల హామీలను అమలు చేయడంలేదని, క్యాబినెట్ సమావేశంలోనూ.. దీనిపై చర్చించకపోవడం దుర్మార్గమని బీఆర్‌ఎస్ నేతలు అన్నారు. శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి, పార్టీ నేత జి.దేవీప్రసాద్ శుక్రవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.

# అది కేసీఆర్ నిర్ణయమే

- ఆయనతో పాటు నాటి మంత్రి వర్గమూ కాళేశ్వరం బ్యారేజీలు కట్టాలని తీర్మానించింది
- తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర అభ్యంతరాలు తెలిపింది - అక్కడ నీటి లభ్యత లేదంటూ సీడబ్ల్యూసీ లేఖ రాసింది
- తాగు, సాగు నీటి అవసరాల రీత్యానే ప్రాజెక్టు రీడిజైన్ - కాళేశ్వరం తొలి అంచనా వ్యయం రూ.60 వేల కోట్లే..
- ఆ తర్వాత పలు మార్పులతో రూ.80 వేల కోట్లకు: ఈటల



**హైదరాబాద్, జూన్ 6:**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీలు నిర్మించాలన్న నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్, మంత్రివర్గం కలిసి తీసుకున్నదేనని అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా శుక్రవారం జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఎదుట ఆయన హాజరయ్యారు. 18నిమిషాల పాటు కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబులు ఇచ్చారు. "రూ.38వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే ముంపు సమస్యతోపాటు అభయారణ్యానికి ఇబ్బందులు ఏర్పడతాయంటూ మహారాష్ట్ర అభ్యంతరాలు తెలిపింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) అప్పట్లో లేఖ రాసింది. 152అడుగుల ఎత్తులో తుమ్మిడిహెట్టి కట్టడానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదు. 148 అడుగులకు తగ్గించుకుంటే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 30 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాలకు 15 టీఎంసీలు, గ్రామీణ తాగునీటి అవసరాలకు 10 టీఎంసీలు క లుపుకొని ప్రతిపాదిత 16.6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించలేని పరిస్థితుల్లో ప్రాణహిత–చేవెళ్లను రీడిజైన్ చేశారు. తుమ్మిడిహెట్టి నుంచి నీరు తీసుకోలేమని తెలిసే హరీశ్‌రావు నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. ఆ కమిటీలో నేను, తుమ్మల నాగేశ్వరరావు సభ్యులుగా ఉన్నాం. ఆ నివేదికను నీటి పారుదల శాఖ పరిశీలించి, నిర్ణయం తీసుకుంది. ప్రతిపాదన దశలో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.60వేల కోట్లే. కాలక్రమంలో రైతుల విజ్ఞప్తులతో పలు మార్పుల అనంతరం అది రూ.80వేలకోట్లకు పెరిగింది. ఆ తర్వాత ఎంతకు చేరిందో నాకు తెలియదు" అని పేర్కొన్నారు.

# బీజాపూర్‌లో మరో ఎన్‌కౌంటర్!

**మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మృతి.. ఏకే 47 స్వాధీనం**



**చర్ల/మంచిర్యాల/ఆసిఫాబాద్, జూన్ 6:** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కు అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. గురువారం ఇదే అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి చెందిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, బలగాల మధ్య అడపా దడపా ఎన్‌కౌంటర్లు జరిగాయని బీజాపూర్ పోలీసులు తెలిపారు. అలా జరిగిన ఎదురుకాల్పుల్లో భాస్కర్ మరణించాడని, అతని వద్ద నుంచి ఏకే47 తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అతను కొమురంభీం, మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఘటనా స్థలం నుంచి భారీ సంఖ్యలో పేలుడు వస్తువులు, విప్లవ పుస్తకాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. నేషనల్ పార్కు అడవుల్లో కూంబింగ్ జరుగుతోందని పోలీసులు చెబుతున్నారు. ఆదిలాబాద్‌జిల్లా బోథ్ మండలం పొచ్చర్లకు చెందిన అడెల్లు అలియాస్ భాస్కర్ 1995లో సాయుధ పోరాటం వైపు అడుగులు వేశాడు. జిల్లాలోని రామకృష్ణాపూర్‌లో ఆర్‌ఎంపీ వైద్యుడిగా ఉన్నప్పుడే పీపుల్స్ వార్ పార్టీతో సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ఉత్తర తెలంగాణలోని పలుప్రాంతాల్లో ఆ పార్టీలో పనిచేశాడు. అనంతరం మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాడు. భాస్కర్‌పై 30కి పైగా కేసులు ఉన్నాయి. రూ.25 లక్షల రివార్డు ఉంది.

**ఇద్దరినీ పట్టుకొని చంపారా?**

సుధాకర్, భాస్కర్‌లు వరుస ఎన్‌కౌంటర్లలో మరణించడం గమనార్హం. ఈ ఎన్‌కౌంటర్లలో ఇతర మావోయిస్టులు ఎవరూ మరణించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరికి రక్షణ వలయం ఉంటుంది. కేవలం ఈ ఇద్దరే చనిపోవడంపై పలువురు పట్టుకొని హత్య చేశారని ఆరోపిస్తున్నారు. మీడియాలో వచ్చిన అడెల్లు ఫొటోలను చూసి తమ తమ్ముడేనని నిర్ధారించుకున్నామని అడెల్లు సోదరుడు సీతారం తెలిపారు. ప్రభుత్వం మృతదేహాన్ని పంపిస్తే అంత్యక్రియలు చేసి, రుణం తీర్చుకుంటామన్నారు.

## నువ్వు బీజేపీ ఎంపీవా?

# బీఆర్‌ఎస్ నేతవా?

**బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై జగ్గారెడ్డి మండిపాటు**

**హైదరాబాద్, జూన్ 6:** ఈటల రాజేందర్.. నువ్వు బీజేపీ ఎంపీవా? బీఆర్‌ఎస్ నేతవా? అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిలదీశారు. గతంలో పీసీసీ చీఫ్‌గా చేసినా.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినా కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి ఒక్కటే విధానంతో ఉన్నారని తెలిపారు. గాంధీభవన్‌లో శుక్రవారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు హాజరైన ఈటల రాజేందర్.. కేసీఆర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నుంచి బయటకు వెళ్లినప్పుడు కేసీఆర్, హరీశ్‌పై పెద్ద పెద్ద డైలాగ్స్ వేస్తివి కదా.. కమిషన్ ముందుకెళ్లగానే ఏమైంది? అని ప్రశ్నించారు. ఈటల స్టేట్‌మెంట్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమర్థిస్తారా? లేక వ్యతిరేకిస్తారా? వెంటనే జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. "కమిషన్ విచారణలో నీ మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనని కేసీఆర్‌తో కమిట్ అయ్యావా? అది కూడా కిషన్‌రెడ్డికి చెప్పే కమిట్ అయినట్లు మాకు అనుమానం ఉంది. బీజేపీ ఢిల్లీ నేతల డైరక్షన్‌లోనే కేసీఆర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చినట్టుగా ఉంది" అని మండిపడ్డారు. పదేళ్లపాటు బీఆర్ఎసకు కాళేశ్వరం ఏటీఎంలా మారిందంటూ స్వయంగా మోదీ, అమిత్‌షా విమర్శించారని, ఇప్పుడు కూడా ఆ మాటకే కట్టుబడి ఉన్నారా? లేదా? వెంటనే బదులివ్వాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావుని AIG హాస్పిటల్‌లో పరామర్శ

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం తొర్రూరు జూన్ 6

హైదరాబాద్ గచ్చిబౌలిలోని %ూా×+% హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జుక్కల్ నియోజకవర్గ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంత్ రావు ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య సిబ్బందిని వ్యక్తిగతంగా కలుసుకుని, చికిత్స పద్ధతులపై వివరణ తెలుసుకున్నారు. తోట లక్ష్మీకాంత్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించగా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు..ఈ పరామర్శ కార్యక్రమంలో హైదరా బాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారు కూడ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో కలిసి పాల్గొన్నారు .ప్రభుత్వ ప్రజాప్రతినిధుల మధ్య ఏర్పడిన అనుబంధాన్ని ఈ సందర్భం మరోసారి ప్రతిబింబించింది..తోట లక్ష్మీకాంత్ రావు ఎంతో శ్రద్ధతో తన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడు త్వరగా కోలుకోవాలి అనే మనస్సుతో ఆయనను పరామర్శించాం. ఆయన త్వరితగతిన ఆరోగ్యవంతులై తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆశిస్తున్నాం, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు..పరామర్శకు హాజరైన ప్రతినిధులను %ూా×+% హాస్పిటల్ వైద్యులు ఆత్మీయంగా స్వాగతించారు.ఈ సందర్భం వైద్యవర్గం, కుటుంబ సభ్యులకు ఒక మనోధైర్యాన్ని కలిగించింది..

# యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి వంచించిన యువకుడు

**-యువతిని ఏడు సంవత్సరాలుగా శారీరకంగా వాడుకొని వదిలేసిన వైనం.**

**-యువకున్ని రెండు నెలలుగా బీఆర్ఎస్ పార్టీ రాజకీయ అండతో బయటికి రాకుండా రక్షిస్తూ.. యువతికి తీరని అన్యాయం చేస్తున్న మాజీ సర్పంచ్.**

**-న్యాయం చేయాలని యువకుని బావ ఇంటి ముందు మౌన దీక్షకు దిగిన బాధితురాలు.**

**-మాజీ మంత్రి దయాకర్ రావు చొరవ తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని బాధితురాలి కన్నీటి వేడుకోలు.**

తొలి సమయం పెద్దవంగర జూన్ 6

పెళ్లి చేసుకుంటానని యువతిని నమ్మించి ఏడు సంవత్సరాలుగా శారీరకంగా వాడుకొని వంచించిన ఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే చిట్యాల గ్రామానికి చెందిన గద్దల మనీష తండ్రి(లేట్) రాములు అనే యువతిని అదే గ్రామానికి చెందిన ఈదురి భరత్ అనే వ్యక్తి గత ఏడు సంవత్సరాలుగా ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను శారీరకంగా వాడుకొని పెళ్లి చేసుకోమని అడగగా ముఖం చాటవేస్తూ పెళ్లి చేసుకోవడానికి నానా రకాల సమాధానాలు చెబుతూ.. పెళ్లికి నిరాకరిస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో అనేకసార్లు చిట్యాల గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడగా నేను కచ్చితంగా అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి పెద్దవంగర పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దమనుషుల సమక్షంలో అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని నాకు రెండు నెలలు గడువు కావాలని బాండు అగ్రిమెంట్ రాసి ఇచ్చాడని.. అగ్రిమెంట్ పై రాసిన ఒప్పంద ప్రకారం గడువు పూర్తయ్యాక కుటుంబ సభ్యులు పెళ్లి చేద్దామని అడగగా ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ.. దాడులకు ప్రయత్నిస్తున్నారని తెలిపింది. భరత్ అక్క భర్త అయిన గంట్లకుంట్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ చింతల భాస్కర్ తన రాజకీయ పలుకుబడితో నాకు ఎర్రబెల్లి దయాకర్ రావు అండగా ఉన్నాడంటూ.. మా బామ్మర్ది పెళ్లి చేసుకోడు ఎవరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ విర్రవీగుతూ.. నీకు దిక్కున్న చోట చెప్పుకోమంటూ మా కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ.. భరత్ ను నన్ను పెళ్లి చేసుకోకుండా అడ్డుపడుతున్నాడని.. నెల రోజుల నుండి భరత్ ను తన సొంత గ్రామమైన చిట్యాలకు వెళ్లనియ్యకుండా గండ్లకుంటలో తన ఆధీనంలోనే ఉంచుకుంటూ.. భరత్ తల్లిదండ్రులు మరియు అతని అన్నతో మా కుటుంబాన్ని ఇష్టారీతిన బండబూతులు తిడుతూ హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. శుక్రవారం తనకు న్యాయం చేయాలని బాధితురాలు అయిన మనీషా గంట్లకుంట గ్రామం తన కుటుంబ సభ్యులతో వెళ్లి తన ప్రియుడు అయిన భరత్ బావ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ చింతల భాస్కర్ ఇంటి ముందు పురుగుల మందు డబ్బాను



చేతిలో ఉంచుకొని మౌనదీక్షకు కూర్చుని.. నాకు అన్యాయం చేసిన భరత్ తో తనకు పెళ్లి చెయ్యాలని లేనిపక్షంలో నా మరణానికి భరత్ అతని అమ్మానాన్న, అన్న, అక్క రేణుక మరియు అక్క భర్త ఈ గొడవకు మొత్తం కారణం అయిన చింతల భాస్కర్ కారకులని తెలిపింది. నాకు తెలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఆడపిల్లకు అన్యాయం జరగనివ్వలేదని.. ఆయన పేరును బంధానాం చేస్తూ.. బిఆర్ఎస్ పార్టీ పేరును వాడుకుంటూ తన బామ్మర్దితో నాకు పెళ్లి కాకుండా అడ్డుపడుతున్న గండ్లకుంట మాజీ సర్పంచ్ చింతల భాస్కర్ ను మందలించి మీరు ప్రత్యేక చొరవ చూపించి నాకు అన్యాయం చేసిన భరత్ తో పెళ్లి జరిపించాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కన్నీటితో వేడుకుంటున్నానని బాధితురాలు తెలిపింది.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన పాలకుర్తి శాసన శ్రీమతి యశస్విని రెడ్డి

తొలి సమయం తొర్రూరు జూన్ 6

హైదరాబాద్ సోమజిగూడా యశోద హాస్పటల్ను సందర్శించారు. పెద్దవంగర మండలానికి చెందిన బాబోజీ తండా గ్రామవాసులు బానోత్ గోవింద్ %–% జ్యోతి దంపతులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, ప్రస్తుతం యశోద హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే గారు హాస్పటల్‌కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో ఆరా తీశారు. బాధితులను పరామర్శించి, వారికి మనోధైర్యం అందిస్తూ, అవసరమైన చికిత్స కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైద్య ఖర్చుల విషయంలో ప్రభుత్వం తరఫున సహకారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు..అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొక్క రంగారెడ్డి గారిని కూడా పరామర్శించిన ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బందిత సిబ్బందితో చర్చించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే , ప్రభుత్వం ప్రజలతో అన్ని వేళలా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజలు ప్రమాదంలో పడితే వెంటనే స్పందించి సహాయపడటం మా బాధ్యత. వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వ సహాయం అందేలా చూసుకుంటాం. ప్రజల సమస్యలపై తక్షణ స్పందన మా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు.ఈ



పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పలువురు పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు. బాధిత కుటుంబాల తరఫున ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..

# సుజాతనగర్ పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6



సుజాతనగర్ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు రేవంత్ సర్కార్ జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రోగ్రామ్ నిర్వహించాలని నిర్ణయించింది ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అధికారులు ఏ ఎం ఓ సైదులు ఏ ఎస్ ఓ సతీష్ ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంకు సంబంధించిన కార్యక్రమం గురించి వివరిస్తూ పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేసుకుని జూన్ 12వ తేదీన విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుండటంతో పాఠశాలలను సుందరంగా అలంకరించాలని బడులలో పండగ వాతావరణం తీసుకురావాలని విద్యాశాఖ భావిస్తుంది అన్నారు ఇందులో తల్లిదండ్రులను గ్రామస్థులను భాగస్వామ్యం చేస్తూ స్వాగతం పలకాలని తదనుగుణంగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) నిర్వహించాలని బడిబాట షెడ్యూల్ 2025 రోజువారీ కార్యక్రమాలు జూన్ 6న స్థానిక ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహణలో భాగంగా శుక్రవారం గ్రామ సభ నిర్వహించా మని అలాగేజూన్ 7న ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలనిజూన్ 8, 9, 10 తేదీల్లో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేయాలి అన్నారు అలాగే గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన చేపట్టి గ్రామాల్లోని డ్రాపౌట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ప్రత్యేకావసరాలున్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలిజూన్ 11వ తేదీన జూన్ 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందిజూన్ 12న అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజాప్రతినిధులతో ప్రారంభించి అదేరోజు బడిలో చేరిన విద్యార్థులకు పాఠ్య నోట్ పుస్తకాలతోపాటు యూనీఫాం కూడా అందించడం జరుగుతుందనిజూన్ 13న ప్రజాప్రతినిధులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తల్లిదండ్రులు గ్రామస్థులతో మీటింగ్ ఏర్పాటు చేసి సామూహిక అక్షరాభ్యాసం బాలసభ నిర్వహించుకునిజూన్ 16న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (లిప్) దినోత్సవం జరుపుకుంటూజూన్ 17న అన్ని పాఠశాలలలో సమీకృత విద్య బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి అన్నారు బాలికా వివాహాలు చిన్నారులపై వేధింపులకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలిజూన్ 18న తల్లిదండ్రులను గ్రామస్థులను పాఠశాలలకు ఆహ్వానించి తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన డిజిటలీకరణ ఇతర ఆధునిక సౌకర్యాలను చూపించి వాటి గురించి వివరించాలి జూన్ 19న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ముగింపు రోజు విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయాలి అని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యతి రాజారావు పార్కులో అభ్యసన కార్యక్రమం

తొలి సమయం తొర్రూరు జూన్ 6



21వ తేదీన జరగబోయే యోగా దినోత్సవం వేడుకలు గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈరోజుటి ఈ కార్యక్రమానికి తగు ప్రచారం కల్పించవలసిందిగా ప్రార్థిస్తూ.డాక్టర్ పి కిరణ్ కుమార్ సీనియర్ వైద్యాధికారి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మరియు ఆయుష్ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6




బక్రీద్ పండుగ సందర్భంగాకులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ,అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రజలు శాంతియుతంగా ,సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు.ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు,పోలీసుల పర్యవేక్షణ,నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి,చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు.ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని ,చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్,తదితర సామజిక మాధ్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 నకు,స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు,ముస్లిం మత పెద్దలు,ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హనుమకొండ తాసిల్దార్ గుండెపోటుతో మరణించడం తో ఎమ్మెల్యే, కలెక్టర్ మరియు అధికారులు నివాళ్ళు అర్పించారు



తొలి సమయం వరంగల్ జూన్ 6

ఈ రోజు ఉదయం గుండె పోటుతో మరణించిన హనుమకొండ మండల తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళీలు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రవీణ్య, అడిషనల్ కలెక్టర్, తహసీల్దార్ లు, అధికారులు.విధి నిర్వహణలో నిత్యం ప్రజల పక్షాన నిబద్ధతతో పనిచేసిన శ్రీపాల్ మరణవార్త చాలా బాధాకరమని ఎమ్మెల్యే నాయిని విచారం వ్యక్తం చేశారు.శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# రాజన్న కోడెలపై రాజకీయం వద్దు

**10 ఏళ్ల పాలనలో మీరేం చేశారో చెప్పగలరా**

**గత ప్రభుత్వంలో వేములవాడకి నిధులు ప్రకటించి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు**

**మీ వల్లే కోడెలకు నేడు ఈ దుస్థితి కోడెల మృతిపై మేము వెంటనే స్పందించాం**

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**తొలి సమయం వరంగల్ జూన్ 6**
రాజన్న కోడెలపై రాజకీయమొద్దని గడిచిన 10 ఏండ్లలో వేములవాడ టెంపుల్ కి సంబంధించి దేవాదాయ శాఖకు సంబంధించి బీఆర్ఎస్ పాలనలో ఏం చేశారో చెప్పగలరా? అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూటిగా ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేములవాడ టెంపుల్ కి కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆమె నిలదీశారు. హామీ ఇచ్చిన నిధులు కేటాయించకపోవడం వల్లనే వేములవాడలో రాజన్న కోడెలకు ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహించారు. నేటి ఈ కోడెల దుస్థితికి పాపం కేసీఆర్ పాలనదేనని అన్నారు. అయితే, కోడెల ఘటన జరిగిన వెంటనే తమ ప్రభుత్వం స్పందించిందని అన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోని ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. అయినా, ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో బురద రాజకీయం చేయడం సరికాదన్నారు. శుక్రవారం ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ హయాంలో సక్సెస్ ఫుల్ గా సరస్వతీ పుష్కరాలు నిర్వహించామన్నారు. పుష్కరాలకు 30 లక్షల మంది భక్తులు వచ్చినా ఎక్కడా చిన్న ఇబ్బంది జరగకుండా నిర్వహించామన్నారు. ఇక భద్రకాళి టెంపుల్ విస్తరణ పనులు కోట్లాది రూపాయలతో చేపట్టామన్నారు. యాదగిరిగుట్ట మీద కేసీఆర్ బొమ్మలను చెక్కించుకున్న వాళ్ళకి అసలు దేవుళ్ళ విషయంలో మాట్లాడే అర్హత ఉందా అని సురేఖ ప్రశ్నించారు. యాదగిరిగుట్టకి తాము రూ. 63 కేజీల బంగారంతో గోపురం తాపడం చేయించామన్నారు. సామూహిక కోటి దిపోత్సవం, పలు నదీ హారతి కార్యక్రమాలు, కాళేశ్వరం, యాదగిరిగుట్టలకు మహా కుంభాభిషేకం చేశామన్నారు. అసలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాల ం ఏనాడైనా చేశారా? దేవాదాయ శాఖలో డెవలప్మెంట్ యాక్టివిటీ జరిగిందా అంటూ నిలదీశారు. కాగా, ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ నాయకుల మాటలు, స్పందనలు చూస్తే చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అవి చూస్తే తనకు ఒకటే గుర్తుకు వస్తుందని అన్నారు. "పాము శివుడిపై ఒట్టేసిందట ఇంకెవరిని కాటు వేసి చంపనని ఒక రాబంధు మాట ఇచ్చిందట ఇంకెప్పుడూ చచ్చిన పశు వులను పీక్కు తిననని ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట తోటి జంతువులను సంహారించననీ ఈ కట్టుకథలు కల్వకుంట్ల కుట్రలను మన తెలంగాణ రాష్ట్ర ప్రజలు వినాలా? విని నమ్మాలా ? అంటూ మంత్రి సురేఖ ప్రశ్నించారు." గత పదేండ్ల పాటు రాష్ట్ర సంపదను ఇష్టారీతిన దోచుకున్న కల్వకుంట్ల దండుపాళ్యం బ్యాచ్ నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంటే విషపురుగులై విషసర్పాలై రాబంధులై ఉద్వేగం పేరుతో మనల్ని ఉన్మాదులను చేసే కుట్రకు పాల్పడుతుండటం బాధాకరమన్నారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత గొడవలతో బీఆర్ఎస్ నాయకులకు ఏం మాట్లాడాలో ఏ విధంగా స్పందించాలో అర్థం కావడం లేదన్నారు. వేములవాడలో గోశాలకు ఈ దుస్థితికి రావడానికి కారణం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా అని బీఆర్ఎస్ నేతలు ఆత్మ సమీక్ష చేసుకోవాలన్నారు. వేములవాడ రాజన్న దగ్గర మొక్కులు మొక్కి రూ.100 కోట్లు ఇస్తానని దేవుడిని మోసం చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ లది కాదా? అని ఆమె ప్రశ్నించారు. అప్పుడు కేసీఆర్ హామీ ఇచ్చినట్లు వేములవాడకు వంద కోట్లు ఖర్చు పెడితే గోశాల కూడా బాగుపడేది కదా సురేఖ చెప్పుకొ చ్చారు. కోడెల మొక్కులు, కోడెలు సమర్పించు కోవటం భక్తుల నమ్మకం, విశ్వాసాలకు సంబంధించి ందన్నారు. వాటిని కూడా రాజకీయం చేయటం బీఆర్ఎస్ పార్టీ నీచ రాజకీయానికి, ఆ పార్టీ నాయకుల నీచ మనస్తత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కేసీఆర్ పదేండ్ల అరిష్టపు పాలన ఇప్పటికీ వేములవాడను వెంటాడుతోందన్నారు. ఆ పాపం బీఆర్ఎస్ పార్టీని కూడా వెంటాడుతుందని అందుకే ఆ పార్టీలో లుకలుకలు తెరపైకి వస్తున్నాయన్నారు. తమ నాయకు రేవంత్ రెడ్డి అన్న సీఎం అయ్యాక వేములవాడకు మాస్టర్ ప్లాన్ ఆమోదించుకున్నామని, వేములవాడ అభివృద్ధికి నిధులు ఇచ్చామన్నారు. రాజన్న టెంపుల్ విస్తరించేందుకు వేగంగా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఒక్కో నెలలో భక్తులు ఎక్కువ సంఖ్యలో కోడెలను సమర్పిస్తారని, ఇది అక్కడ అందరికీ తెలిసిందేనని, కొన్నిసార్లు అనారోగ్యంతో ఉన్న కోడెలను భక్తులు ఆలయం వద్ద వదిలేసి వెళు తారని వాటిని కూడా సంరక్షించిన బాధ్యత ఆలయంపై ఉంటుందని అన్నారు. ఆ క్రమంలో జరిగిన పరిణామాలపై రాద్ధాంతం, రాజకీయం చేయడం శోచనీయమని మంత్రి పేర్కొన్నారు. గోశాలలో కోడెలకు స్థలం చాలని పరిస్థితి వచ్చిందని మంత్రి గుం గుర్తు చేశారు. కోడెలు జబ్బు పడ్డప్పుడు, వాటి సంరక్షణకు 12 మందితో పశువైద్య అధికారుల బృందాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి రోజూ సరిపడేంత పచ్చి గడ్డి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోవులను కాపాడాలని, గోశాలలను అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు. గత పదేండ్లలో ఎప్పుడైనా బీఆర్ఎస్ ప్రభుత్వం గోశాల మీద సమావేశం పెట్టిందో లేదో ఫాంహౌసులో పడుకున్న కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పాలని నిలదీశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో ఎన్కేపల్లిలో గోశాల ఏర్పాటు చేయాలని ఇటీవలే అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఆదేశాలు కూడా జారీ చేశారన్నారు. వేముల వాడలో కూడా సువిశాలమైన గోశాల ఏర్పాటు చేద్దామని, అందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలి ంచాలని ముఖ్యమంత్రి తమకు సూచించారన్నారు. తమ అధికారులు,తామంతా అదే పని మీద ఉన్నారన్నారు. తమ ప్రజా ప్రభుత్వాన్ని నిందించే ముందు బీఆర్ఎస్ పదేండ్ల దుర్మార్గాన్ని, దయ్యాల పాలనపై ఆత్మ విమర్శ చేసుకోవాలనీ భక్తుల విశ్వాసాలు, దేవుళ్లపై రాజకీయ కుట్రలు మానుకోవాలన్నారు. ఎములాడ రాజన్న విషయంలో గానీ కోడెల విషయంలో గానీ... తమ ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఘటనపై స్థానిక కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను వెంటనే ఘటనాస్థలికి వెళ్ళి పరిశీలించేందుకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం ప్రభుత్వానికి ఆయన నివేదించగా తాము కోడెల రక్షణకి చర్యలు సైతం తీసుకున్నామన్నారు.

# సమగ్ర వ్యవసాయ విధానంద్వారా అధిక లాభాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొలి సమయం వరంగల్ జూన్ 6**
కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్‌బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి వనరులు అందు బాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళ్లు మరియు చీడ పీడలప్రభావం తగ్గించ వచ్చని అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు. రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కూడా చేయాలని, సమగ్ర వ్యవసాయ విధానం ను అనుసరించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయాన్ని స్థిరీకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో 1.8 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించబడినదని విషయాన్ని వారు మరోసారి గుర్తు చేశారు. అదేవిధంగా, చిన్న తరహా వ్యవసాయ యంత్రాల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చని వివరించారు. రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం లో మరియు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ లోని శాస్త్రవేత్తల సలహాలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని రైతులకు సూచించారు. వికాషిత్ కృషి సంకల్ప్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. రాజన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవికే మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, కార్యాచరణ అంశాలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమం ద్వారా రైతులలో శాస్త్రీయ అవగాహన పెంపొందించి, మెరుగైన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం లక్ష్యమని చెప్పారు. అలాగే డా. తమ్మీ రాజు పశు పోషణ, టీకాలు మరియు పరి శుభ్రమైన పాల ఉత్పత్తి గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ ఖరీఫ్ సీజన్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్ట పంటలను సాగు చేయడం నేలలో భూసారం పెరుగుతుందని మరియు అధిక దిగుబడి రకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖజాయింట్ డైరెక్టర్, డా. బాలకృష్ణ, మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఎవరైనా లోన్ తీసుకొని పశు వుల పెంపకం చేపట్టాలి అని తెలిపారు.
దామోదర్ రెడ్డి , %ూణూ%, నర్సంపేట, శాస్త్రవేత్తలు డా. రాజు మరియు శతీష్ చంద్ర , స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్ , మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి గార్లతో పాటు రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



**భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలించిన కలెక్టర్**
అనంతరం చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించి రైతులు అందించిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాల న్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పా ట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సమాజానికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు : ఎంపీ రవిచంద్ర



**తొలి సమయం వరంగల్ జూన్ 6**
బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని, ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు, నేడు, ఏనాడైనా, ఆచరణీయం, అనుసరణీయం అని ప్రేమ, శాంతి ,సహనం, దయ, కరుణ, సత్యం గురించి ఉద్బోధించారని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని, మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనా స్థలాల మరమ్మతులు ,ఆధునీకరణకునిధులు అందించారని, పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ముస్లిం మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు. ఈ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

# పర్వతగిరిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు పట్టాలు అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**



**తొలి సమయం వరంగల్ జూన్ 6**
రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పర్వతగిరి, గాయత్రీ గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె. ఆర్ నాగరాజు తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ నిరుపేదల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీక అని ఎంపీ పేర్కొన్నారు. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సోయి గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట నిరుపేదలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పరుస్తున్నదన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసాతోపాటు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నదన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చేసిన పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తుందన్నారు. మా కుటుంబ సభ్యులు అంతా పుట్టి పెరిగిన నేల పర్వతగిరి అని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. పర్వతగిరి బిడ్డగా తానెప్పుడూ రుణపడి ఉంటానని, ఇక్కడి ప్రజలకు ఏ సమస్య వచ్చినా అది తీర్చడానికి తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేసారు. ఇక్కడి ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని, ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తుంద న్నారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలను పొందిన లబ్ధిదారులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా సేవాలందించాలి

తొలి సమయం వరంగల్ జూన్ 6



నిజాయితీ ప్రజలకు సేవాలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాయపర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్. ఐగా నేడు భాధ్యతలు చేపట్టిన యం. రాజేందర్ శుక్రవారం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని సీపీ నూతన ఎస్. ఐ కి తెలిపార.

## వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం పై సమీక్ష

తొలి సమయం వరంగల్ జూన్ 6



శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జూన్ 6 నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## 22వ డివిజన్లో పలు అభివృద్ధి పనులు

### ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్



తొలి సమయం వరంగల్ జూన్ 6

ఈరోజు 22వ డివిజన్లో పోచమ్మ మైదాన్ లో 22 డివిజన్ స్థానిక కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ కాలనీ వాసుల అభ్యర్థన మేరకు వారి సమస్యను కొన్ని సంవత్సరాల నుండి ఫంక్షన్స్ కు మరి ఏదైనా కార్యక్రమాలు చేసుకోవాలనుకుంటే మధ్యతరగతి ప్రజలు బాధపడుతున్న గుర్తించి దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి కమ్యూనిటీ హాల్ కు వెంటనే స్పందించి 50 లక్షల నిధులతో చేయించాలని కోరారు ఈరోజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వరంగల్ నగరపాలక మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మరియు నా మున్సిపల్ నుండి నా వంతు కూడా నిధుల ఇస్తానని హామీ ఇవ్వడం జరిగినది మరియు కార్పొరేటర్లు ఈ కార్యక్రమంలో మాజ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ మాట్లాడుతూ ఎంతో సంతోషకరమైన ఈ కార్యక్రమాన్ని మరియు అన్ని కులాలకు సంబంధించిన నిర్మాణం చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ వారి సారథ్యంలో మేమందరం చేయడం జరుగుతుందని వారు మాట్లాడారు

## బీరప్ప గుడి భూమి పూజ మరియు రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



తొలి సమయం వరంగల్ జూన్ 6

ధర్మసాగర్ మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచరణల మధ్య దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చెసి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది - ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి



తొలి సమయం వరంగల్ జూన్ 6

వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మరియు ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఖుషి లన్స్ లో ఏర్పాటు చేసిన ఆయా మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు, ధర్మసాగర్ మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం వేలేరు, ధర్మసాగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పిసిసి పరిశీలకులు వినయ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 9వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. మన ఆలోచన అంతా నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉండాలని, మన సంకల్పానికి ఏదీ అడ్డు కాకూడదని వెల్లడించారు. ఎంత కలుపుకుపోవాలని చూసినా ఇంకా కొంత అభిప్రాయ బేధాలు ఉన్నాయని, వాటిని పక్కన పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. నియోజకవర్గంలో మన బలం పెరిగిందని, చిన్న చిన్న కారణాలతో బలహీనం చేసుకోవద్దని కోరారు. మనలో మనకే తాగదాలు వద్దని అందరం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని పాత, కొత్త అనే విషయాన్నీ మర్చిపోవాలని సూచించారు. నాకు, పార్టీకి కావాల్సింది సమర్థవంతమైన నాయకత్వమని స్పష్టం చేశారు. ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు పని చేసే వారు కావాలని తెలిపారు. నియోజకవర్గంలో భిన్న నాయకత్వాలకు చోటు లేదని, అలాంటి అవసరం కూడా లేదని పేర్కొన్నారు. పార్టీ పరిశీలకుల నిర్ణయం మేరకే పదవులు ఉంటాయని, ఎవరి సామర్థ్యాన్ని బట్టి వారికీ అవకాశాలు వస్తాయని అన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ పార్టీ పరిశీలకులకు సహకరించాలని కోరారు. అందరిని కలుపుకొని సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేసే వారిని గ్రామ, మండల స్థాయిలో రాజకీయంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నిజాయితీగా పని చేసే వాళ్ళు మాత్రమే ముందుకు రావాలని తెలిపారు. మనందరం కలిసి నియోజకవర్గంలో, మండలంలో, గ్రామంలో పార్టీని బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం గ్రామసభ



తొలి సమయం వరంగల్ జూన్ 6

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రోజు బడిబాట కార్యక్రమం అధికారికంగా జిల్లాలోని పాఠశాల లు ఉన్న అన్ని గ్రామాలలో గ్రామసభ తో ప్రారంభం చేయడం జరిగింది. ఖాజీపేట మండలం మడికొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన గ్రామసభ కు ముఖ్య అతిధిగా పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి హజరు కావడం జరిగింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, అంగన్వాడి టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు మరియూ యువకులు హజరు అయినా ఈ సమావేశం లో %=జీణ% సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ " బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు తమ పరిధిలో గల ఆవాస ప్రాంతం లో ప్రతీ ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించి, ప్రభుత్వ బడి పట్ల తల్లితండ్రులకు విశ్వాసం కల్పించాలని సూచించారు. ఈ విద్యాసం వత్సరం విద్యార్థుల కు కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటెలేజెన్సీ ). విధానంలో తరగతి బోధన ఉంటుందని దానికి అనుగుణంగా పాఠాలా రూప కల్పన జరిగిందని వివరించారు. లక్షల రూపాయల వ్యయం తో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఆంగ్ల భాష నైపుణ్యం పెంచడానికి, %చీవీమీ%, గురుకుల, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల తయారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, కృత్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడం గ్రంధాలయం, ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటి మొబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి మనోజ్ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ ముస్లిం సోదర సోదరీమణులకు

### బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి

తొలి సమయం వరంగల్ జూన్ 6



రేపు బక్రీద్ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని ఈద్గా లలో నిర్వహించే ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావ రణంలో పండుగ వేడుకలో అందరూ పాల్గొని ప్రార్థనలు చేసుకోవాలని కోరారు. నగరంలో రేపు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ అధికారులు ఈద్గా ఆవరణలో పరిశు భ్రంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని మతాలను గౌరవించే సంస్కృతి మందని పునరుద్ఘాటించారు. ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం పెద్ద పీట వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఓ మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించుకునే పర్వదినం బక్రీద్ ఈ పండుగ జీవిత సత్యాలను ,తెలియజేస్తుందని,మనిషి తన జీవన గమనంలో ఎన్నో పరీక్షలు ఎదుకోవాల్సి ఉంటుందని వాటిని తట్టుకుంటూ సత్యం కోసం సిద్ధంగా నిలబడి అందుకోసం అవసరమైతే త్యాగాన్ని సిద్ధపడితేనే సత్ఫలితాలు అందుతాయని బక్రీద్ పర్వదినం నేపథ్యం ద్వారా తెలుస్తుందని అన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, నగర మేయర్ గుండు సుధారాణి



**తొలి సమయం వరంగల్ జూన్ 6**

వరంగల్ నగర పరిధి లోని 22 వ డివిజన్ పరిధి లోని పోచమ్మైదాన్ వద్ద ఎంపీ లాడ్స్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ఎస్ సి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు,12 వ డివిజన్ లోని తుమ్మలకుంటలో బల్దియా సాధారణ నిధులు రూ. 45.00 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులను చేపట్టడానికి దేశాయిపేటలో బల్దియా సాధారణ నిధులు రు.30 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పెరుక సంఘం కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులతో పాటు 42 వ డివిజన్ లెనిన్ నగర్ రంగశాయి పేట ప్రాంతం లో బల్దియా సాధారణ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, 38 వ డివిజన్ శాంతి నగర్ లో బల్దియా సాధారణ నిధులు రూ.17. రూ.17.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు మాజీ శాసన మండలి సభ్యులు కొండా మురళితో కలిసి శంకుస్థాపనలు నిర్వహించిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బసవరాజు కుమారస్వామి, కావేటి కవిత సురేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 6**

దంతాలపల్లి మండల కేంద్రంలో, గున్నెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గులు పోసే భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ పాల్గొని భూమి పూజలు చేశారు మండల అధ్యక్షుడు బట్టు నాయక్ మాట్లాడుతూప్రజలతో మమేకం అయితే అవకాశాలు అవే మన ఇంటి తలుపు తడుతాయి...ఒక రాజకీయ నాయకునిగా నిజమైన సంతృప్తి ఎప్పుడు కలుగుతుంది అంటే నియోజకవర్గ ప్రజల మొఖంలో ఆనందం చూసినప్పుడేనని, అంతకంటే గొప్పది, విలువైనది ఏదీ లేదని వెల్లడించారు. ఈ రోజు ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల మొఖంలో ఆ ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలే ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారనఈ కార్యక్రమంలో గుండె పెల్లి మాజీ సర్పంచ్ వెంకటనారాయణ కడుదుల మహేందర్ రెడ్డి మధుకర్ రెడ్డి దుండి వెంకటేశ్వర్లు అశోకు దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న బాలాజీ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎస్సీ వర్గీకరణ తోనే అమలుపరచాలి

### సుజాతనగర్ ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేసిన ఐక్యవేదిక నాయకులు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6**

సుజాతనగర్ మండల ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు చేపట్టిన కృష్ణ ప్రసాద్ ను మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, పూల బొకే అందించి శాలువాతో స్వాగత శుభాకాంక్షలు తెలిపారు ,మండలంలో రెవిన్యూ విషయమై రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు, ఎంపీడీవో ఆఫీస్ ఇంచార్జ్ శ్రీనివాస్ కు పలు సమస్యల వినతి పత్రం అందజేశారు ,ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, కార్పొరేషన్ రుణాలు ఎస్సీ వర్గీకరణ తో మంజూరు చేయాలని అందులో వికలాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేయాలని, అలాగే సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, బస్ షెల్టర్ లేక ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, సెంటర్లో బస్టాండ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా నాయకులు స్పందిస్తూ ఇదివరకే టాయిలెట్స్ బస్టాండ్ సమస్య విషయమై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, మంజూరు అయ్యాయని కట్టిస్తామని అంటున్నారే తప్ప ఆచరణలో అది కనిపించటం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేకపోతే మండల కేంద్రంలో దీక్షలు చేపడతామని ఐక్యవేదిక నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఉపాధ్యక్షులు అంకి శెట్టి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు, సహాయ కార్యదర్శి తడిక మల్ల దిలీప్, ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు, మురిపిటి నాగేష్ ,గుండేటి రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, సిరిగిరి మురళి ,కత్తి కృష్ణ ,మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు, గార్ల రవి ,మురిపిటి నాగయ్య, కొండ్రు ప్రవీణ్ ,గంగపురి వెంకటేశ్వర్లు, కాకటి రాము, దంసలపూడి పవన్ ,తగరం రమేష్ దితరులు పాల్గొన్నారు

# భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మల్లి బాబు యాదవ్




**తొలిసమయం, ఇల్లందు.జూన్, 06.**

కామేపల్లి మండలం రైతు కేంద్రంలో కామేపల్లి తహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం ధనియాకుల హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా రైతులకు భూమి విషయంలో ఎలాంటి వివాదాలు లేకుండా రైతులకు భూమిపై వారికి పూర్తి హక్కులు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూమి సమస్యల సత్వర న్యాయం శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సంచలనాత్మక నిర్ణయం తీసుకొని కొత్తగా ఈ భూభారతి పోర్టల్ ను తీసుకొచ్చిందని, గతంలో భూమి సమస్యలు ఉంటే పరిష్కారం కావడానికి కొన్ని సంవత్సరాలు పట్టిందని, కానీ ఇప్పుడు 60 రోజుల్లోనే, పరిష్కారం అవుతుందని, తాసిల్దార్లు జారీ చేసే పాస్ పుస్తకాలలో, భూధార్ పై అభ్యంతరాలు ఉంటే, ఆర్డీవో దగ్గర, ఆర్డీవో జారీచేసే సాదా బైనామాల క్రమబద్ధీకరణ విషయంలో అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. రాంరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ధరణి చట్టంలో సాదా బైనమాల క్రమబద్ధీకరణకు ఎలాంటి నిబంధనలు లేకపోవడం వలన హైకోర్టు స్టే విధించింది. దానివలన రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఈ భూభారతి చట్టం వలన సత్వరమే న్యాయం పరిష్కారం జరుగుతుందని తెలిపారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ రికార్డుల గురించి ధరణి చట్టంలో ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో ఆ లోపాన్ని సవరించి కొత్త భూభారతి చట్టంలో గ్రామ రెవెన్యూ రికార్డుల పేరుతో నిబంధనలు విధించి గ్రామ పహాణి,ప్రభుత్వ భూములు నీటి వనరులను, భూమి రికార్డులను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందని, పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని, ప్రతి ఏటా డిసెంబర్ 31న గ్రామ రెవెన్యూ రికార్డులను ముద్రించి, విడిగా భద్రపరుస్తూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి ఎండిఓ,రవీందర్ రామదాసు అర్జున్, శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, బాలు చింటూ, దొడ్డిగర్ల సుందరం, గోపిరెడ్డి ఎడ్లపల్లి బాబు, బావ్ సింగ్ సుమన్, అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు

## రాసలీలలకు అడ్డాగా మారిన

# గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్

### జూనియర్ అకౌంటెంట్స్ కొత్త గా నియామకం అయ్యారు అని తెలుస్తుంది ఏకంగా ఆఫీసులోనే మొదలెట్టేశారుగా




**తొలి సమయం వరంగల్ జూన్ 6**

వరంగల్ ఎక్కడా ప్లేస్ దొరకడం లేదనుకున్నారో ఆఫీసు అయితే ఎవరూ చూడరనుకున్నారో గానీ, వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు రాసక్రీడలకు తెగబడ్డారు. ముద్దులతో ఒకరినొకరు మైకంలో మునిగిపోయారు.ఈ బాగోతాన్ని ఎవరో ఒకరు వీడియో తీసి సోషల్‌మీడియాలో పెట్టడంతో సెల్‌ఫోన్లలో తెగ చక్కర్లు కొడుతోంది.అంతేకాదు, ఈ విషయం ఉన్నతాధికారుల వరకు కూడా వెళ్లినట్లు సమాచారం. కొత్తగా బల్దియాకు ఇటీవల జూనియర్ అకౌంటెంట్లు వచ్చారు. అందులో ఐనవోలు మండలానికి చెందిన ఉద్యోగి, సిరిసిల్లకు చెందిన మహిళా ఉద్యోగిని మధ్య అప్పుడే ప్రేమాయణం మొదల్కెనట్లు ఆఫీసులో కొంతకాలంగా గుసగుసలు వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రేమాయణం కాస్త కామాయణానికి దారి తీసి ఆఫీసులోనే హద్దులు మీరేలా చేసింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాగా, మహిళా ఉద్యోగికి పెళ్లయినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న అధికారులు ఏ విధంగా స్పందిస్తారు అనే విషయం పై వేచి ఉండాల్సి ఉంది.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

### త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

### అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**తొలి సమయం వరంగల్ జూన్ 6**



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. “దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది” అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

## భవిష్యత్ భద్రత కొరకే ఇన్సూరెన్సులు

### -ఇ - శ్రమ్ కార్డు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగం

### -ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్



**జగిత్యాల** : భవిష్యత్ భద్రత కొరకే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులందరికీ న్సూరెన్సులు చేయిం చినట్లు టీయూడ బ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఇ-శ్రమ్ కార్డ్ చాలా ఉపయోగం,దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారు. వీరికి పి ఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవు. ఏళ్ల తరబడి అదే పనిచేస్తున్నా గ్రాడ్యుటీ అంటేనే తెలియదు. ఇటువంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం, వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే ఈ ఇ-శ్రమ్ కార్డ్ అని అన్నారు దీని ద్వారా కార్మికులు దురదృష్టవశాత్తు ప్రమాదానికి లోనై పాక్షిక వికలాంగులుగా మారితే లక్ష, మరణం సంభవిస్తే 2 లక్షల వరకు బీమా లభిస్తుంది అని అన్నారు.కేవలం ఇన్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు, పనిముట్లు, కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కిందఅందుకోవచ్చు అని, కార్మిక శాఖ నిర్వహిస్తున్న ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులు కాబట్టి టీయూడబ్ల్యూజేఐజేయు ప్రింట్ మీడియా సభ్యులందరికీ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ , విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.